అభివృద్ధి పథకాలలో రాజకీయ రభసలు

ఖమ్మంజిల్లా కుర్నవెల్లిలో పాఠశాలకు భవనం కట్టనివ్వకుండా కాంగ్రెసువాదుల అపరోధాలు

అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలలో త్వరితగతిని అమలు జరపడానికి ఉద్దేశించిన అధికార వికేంద్రీకరణ పథకం, రాజకీయాల రభసలోకి దిగజారి, గ్రామీణ జీవితాన్ని అశాంతి పాలు చేస్తూ, ఆపథకం యొక్క ఆదర్శానికే ఎలా గొడ్డలిపెట్టుగా తయారవుతున్నదో యీ వ్యాసం సోదాహరణంగా వివరిస్తుంది.

—సం

ఇంకుడు మన్నుతనగా ఖమ్మం జిల్లాలో రాజకీయ పక్షపాతానికి పాత్రమైన కుర్నవెల్లి గ్రామం పాఠశాల భవననిర్మాణ చరిత్ర మనోక్కానవచ్చు.

కుర్నవెల్లిగ్రామం మధిరతాలూకాలోనిది. గ్రామస్థులు మూడు వేల రూపాయలు విరాళమిచ్చే పద్ధతుమీద పాఠశాల భవన నిర్మాణానికి వైరా పంచాయతీ సమితివారు ఈశ్వరలైజేషన్ ఫండుమండి 9000/-లు మంజూరు చేసి జిల్లాపరిషత్తుకు సిఫారసు చేశారు. పరిషత్తువారు దాన్ని ఆమోదించి, అందుకవసరమైన పరిషత్తు నిధిని కేటాయించారు. గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలనిర్వహణకయ్యేవ్యయాన్ని భరించటానికి గ్రామ పంచాయతీలో నిధులు లేనందువల్లనూ, ప్రజల నుండి విరాళాలు రాబట్టవలసిన అవసరం వున్నందువల్లనూ ప్రజలనుండి విరాళాలు వసూలుచేసి, నిర్మాణ కార్యక్రమం నిర్వహించడానికి గ్రామ పంచాయతీవారు శ్రీ దేవులపల్లి గోపాలరావుగారికి అధికారమిస్తూ తీర్మానించారు. ఆ తీర్మానాన్ని పంచాయతీ సమితి వారుకూడా ఆమోదించారు.

గ్రామస్థులు తమ విరాళంలో పాఠశాల నిమిత్తంస్థలంకొన్నారు. అప్పట్లో వ్యవసాయ శాఖామంత్రిగా వున్న శ్రీ మానెల రామచంద్రారెడ్డి గారు భవన నిర్మాణానికి సలాంఫలంగా శంకుస్థాపనోత్సవం చేశారు. ఇది వేలాది ప్రజల సమక్షంలో జరిగింది.

ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నప్పుడు జిల్లా పరిషత్తు అధ్యక్షులూ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులూ, ఇంకా అక్కడుండే స్థానిక కాంగ్రెసు నాయకులూ కార్యకర్తలూ కూడా మంత్రిగారి వెంటవున్నారు.

ఆ తరువాత కొన్ని రోజులకు తురుగ్రహవశాత్తూ ఈ పాఠశాల నిర్మాణం రాజకీయ సమస్యగా రూపొంది, రభసలోకి దిగింది. ఇది యెందుకు దిగిందో అర్థంకాదు. దీనికి సమాధానం, కాంగ్రెస్‌వాదులే అత్మపరిశోధన చేసుకుని చెప్పకోవలసి వుంటుందేమో...

పాఠశాలా భవనానికి 'మార్క్ అవుట్' చేసి చట్టబద్ధంగా నిర్మాణానుమతిని ప్రసాదించడానికి వైరా పంచాయతీ సమితినుండి సూపర్వైజర్ గ్రామంలోనికి రాగా, కాంగ్రెసులోని ఒక వర్గానికి చెందిన కొందరు పలుకుబడిగల వ్యక్తులు, ఈ స్థలంలో పాఠశాలనిర్మించడానికిష్టపడనని ఆటంకపరచారు. కొలతపరికి రాలనుతోలగించి, మార్క్ అవుట్ కార్యక్రమాన్ని ఆపివేశారు. ఈ సంఘటనను గురించి సూపర్వైజర్ సమితికి నివేదించగా, సమితివారు జిల్లా పరిషత్తుకు తెలియపర్చారు. దానిమీద జిల్లా పరిషత్తు కార్యదర్శి, వైరా సమితి బి. డి. ఓ. గారికి లేఖవ్రాస్తూ, గ్రామంలోకి వెళ్ళి యీ సంఘటనపై విచారణ జరిపి, భవన నిర్మాణానికి ఆస్థలములో 'మార్క్ అవుట్' యిప్పించవలెనేనీ, అవసరం అనుకుంటే పోలీసు సహాయంకూడా పొందవలెనీ ఆదేశించారు. ఈ ఆదేశాను సారం ది 10-8-61 న బి. డి. ఓ. సూపర్వైజరు వెంటబెట్టుకుని గ్రామంలోకి వెళ్ళి మార్క్ అవుట్ యిప్పించాము అట్లు పైన భవన నిర్మాణం ప్రారంభింపగా, ఒక ముఖ్యవారు మళ్ళీ అడ్డం వచ్చి పని సాగనీయలేదు. దానిమీద సమితివారు పోలీసు శాఖకు వ్రాశారు. పోలీసులు అక్కడ మకాం వేసి, శాంతిభద్రతలలో పాఠశాల పనికి అడ్డురావలదని హెచ్చరించారు..... కొన్నాళ్ళకు పునాదుల తవ్వారు. పునాదికట్టడానికి కావలసిన సామగ్రి కూడా అక్కడకు చేరవేయబడింది.

అయితేనేమి! జిల్లాపరిషత్తులో అధికారంగల కాంగ్రెస్ వ్యక్తులకు అండదండలుగా వుండే స్థానిక కాంగ్రెసువాదులు కొందరు, ఈ భవన నిర్మాణం శ్రీ దేవులపల్లి గోపాలరావుగారి ఆధ్వర్యాన జరగనివ్వకుండా అడ్డుకోవాలని కుట్రలు పన్నుతూనే పున్నారు పంచాయతీ సర్పంచ్, అందులో భాగంగా గోపాలరావుగారిపై అవిశ్వాస తీర్మానంపెట్టి నెగ్గించుకున్నారు. భవననిర్మాణం తుంటుపడింది.

ఆతర్వాత అనేక విజ్ఞప్తులూ, అభ్యర్థనలూ అందజేసినమీదట కుర్నవెల్లి గ్రామంలోని పాఠశాల స్థలాన్ని గురించి పరిశీలన జరుపవలసిందిగా అసిస్టెంట్ ఇంజనీరు ఆదేశించారు. అది జరిగిన యేడునెలకు మాపాలకు అసిస్టెంట్ ఇంజనీరు ఊళ్ళోకి వచ్చాడు.

పునాదులు త్రవ్వి భవనం కట్టబోతున్న ప్రస్తుత స్థలంపాఠశాల నిర్మాణానికి అనుకూలమైంది కాదనీ, దాన్ని మార్చాలనీ శ్రీ దేవులపల్లి గోపాలరావుగారి ఆధ్వర్యాన నిర్మాణం జరగరాదనీ, ప్రస్తుత సర్పంచ్ స్థానానికి నిర్మాణాధికారం యివ్వాలనీ అసిస్టెంట్ ఇంజనీయరుకు వ్రాశారు. ఇదే దరఖాస్తును దరఖాస్తుదారుల చేతి మీదుగా, పంచాయతీ సమితి సూపర్వైజరుకు పంపించారు.

పంచాయతీ సమితిలో పరిష్కరించుకోవటానికి అవకాశంవున్న విషయాన్ని సరాసరి జిల్లా పరిషత్తు కార్యదర్శికి గ్రామపంచాయతీ సర్పంచ్ నివేదించటమూ, ఇది సాధారణ సంప్రదాయ మార్గంలో నిబంధనల ప్రకారం వచ్చిన పత్రమా, కాదా అన్న విషయం విచారించకుండా అదే దరఖాస్తు వెనకటి పిటిషన్లో కైమన్ తన పుత్రరులు వ్రాశారనటం, అది తిరిగి సమితి సూపర్వైజర్‌కు సంప్రదాయ విరుద్ధంగా అందటమూ - ఇదంతా ఆశ్చర్యకరంగా వుంది.

అసిస్టెంటు ఇంజనీరు 24-11-61న స్థల పరిశీలనకు గ్రామంలోకి వస్తారని తెలిసినతరువాత అప్పటికి సరిగా నాలుగు రోజుల క్రిందటనే గ్రామ పంచాయతీ సమావేశం జరిగినప్పటికీ మళ్ళీ ఒక అత్యావసర సమావేశాన్ని 22-11-61 తేదీన ఏర్పాటు చేసి, 'పాఠశాల స్థలం మార్చివేయ-ప్రాతినిధ్యం మార్పిడి, అనే చర్చనీయాంశం ప్రవేశపెట్టారు.

తీర్మానానికి అనుకూలంగా ముగ్గురు, ప్రతికూలంగా ముగ్గురూ ఓటు చేశారు. సర్పంచ్ తన కాస్టింగ్ ఓటు ఉపయోగించి, తీర్మానం నెగ్గినట్లు మినిట్సులో వ్రాయించారు.

ది 24-11-61 న అసిస్టెంట్ ఇంజనీయర్ సమితి బి.డి.ఓ., సూపర్వైజరీ, తదితర అధికారులు గ్రామంలోకి వచ్చారు. కాస్టింగ్ ఓటుతో నెగ్గిన తీర్మానంలో ప్రత్యామ్నాయంగా సూచించిన స్థలాన్ని సందర్శించారు. కొత్తస్థలంలో ఊటబావి జాలుగా స్రవిస్తున్నదనీ, ఇది భవన నిర్మాణానికి యోగ్యంకాదనీ, లోగడ వ్యవసాయ శాఖామంత్రి పునాదిరాయి వేసిన స్థలమే భవన నిర్మాణానికి ఉత్తమమైనదనీ అసిస్టెంట్ ఇంజనీ నిర్ణయించారు. దాంతో కొత్త సర్పంచ్ ముఖారావు అప్పటికప్పుడు మూడో స్థలం సూచించి, దాన్ని కూడా పరిశీలించాలన్నారు.

నిబంధన ప్రకారం జిల్లా పరిషత్తు అసిస్టెంట్ ఇంజనీయర్, పునాదులు త్రవ్వబడిన స్థలాన్నీ, గ్రామ పంచాయతీ తీర్మానంలో కాస్టింగ్ ఓటుతో నెగ్గిన స్థలాన్నీ మాత్రమే చూడవలసి వుంటుంది. అక్కడ గుమిగూడిన చాలమంది గ్రామస్థులు ఆక్షేపణ తెలుపుతున్నా, అధికార మూలా చూడవలసిన అసిస్టెంట్ ఇంజనీయర్ ఆ మూడోస్థలం కూడా చూశారు. ఆ స్థలం మధ్యలో ఒక 'రైస్‌మిల్లు' ఏర్పాటులుంది. అయినా కొలతలూ గిలతలూ తీసుకొన్నారు.

మళ్ళీ యీ తతంగం ఎంతకాలం సాగుతుందో తెలియదు. పాఠశాలకు భవనమే నేడు లేకుండా ఏళ్ళు పూర్తయ్యాయి. ఇప్పటికైనా కొందరు వ్యక్తుల సంకుచిత, అక్రమ అభ్యంతరాలను పురస్కరించుకొని ఒక గ్రామంలో శాశ్వత ప్రయోజనం చేకూర్చే పని యెందు కింత నిరాదరణ చేయబడుతున్నదో ప్రభుత్వం గమనించాలి. ఇటువంటివిషయాన్ని స్థానిక కాంగ్రెస్ వాదులు ప్రతిష్ఠకు సంబంధించిందిగా భావించడం సబబా?

అధికార వికేంద్రీకరణ పథకంలో అధికసంఖ్యాక ప్రజల మాటకూ, పంచాయతీసమితి జేసిన నిర్ణయాలకూ, అధికారులు నిపుణులకూ విలువలేదా? నిబంధన, ప్రకారం అందరి అభిప్రాయం పొందినతోట భవన నిర్మాణార్థం ఇంతవరకు పన్నించిన డబ్బంతా బూడిదపాలు కావలసిందేనా?

భువనేశ్వరంలో జరిగిన వ్యవసాయాధికారుల ఈ కుర్నవెల్లి పాఠశాల పుస్తకం ఒక మచ్చుతునక మాత్రమే...వద్దన్నా, కర్ణన్నా అత్తగారి పెత్తనంలోనే అంతా జరగాలన్న సామెతగా, అధికార వికేంద్రీకరణ పథకం అనేది కేవలం కాంగ్రెస్ వారి పెత్తనం కోసమూ, మాటపట్టింపులకోసమే అయితే గ్రామాలు బాగుపడటం దుస్తరం.

మానవుడా!

రచన: ఆర్. యస్. శర్మ

పృథివి మంచిని
విధ్వంసము
చేయగల
మానవుడా!
మనాంతర
కుడ్యాలను
విద్రుస్నము
చేయవోయ,
మానవుడా!
అణువులోన
ప్రాణోత్సాహం
అపలేగ
తనిచేతిన
మానవుడా!
అల్ప జీవుల
అణగియుండే
ఓజస్సును
వెలికింపా
లెవాలోయ,
మానవుడా!
వారిధిలో
మరి వ్యోమ
పథంలో
విహరించే
మానవుడా!
నిరుపేదల
నిరిమంతుల
పథ్య నిల్పు
వారిధిపై
వారధి
వేయాలోయ,
మానవుడా!
ప్రకృతి
నీ వశం!
విద్యుచ్ఛక్తి
నీ వైవసం!
పాతాపరం
నీ యధీనం!
నీ హాకిట
పెను చీకటి
తొలగించుము!
నీ కొగిట
విద్వేషము
విడనాడుము!
దారిద్ర్యపు
పైరాశ్యం
దాస్యమనే
అపహాస్యం
ఇతిహాసపు
గాథలుగా
మారాలోయ!
సర్వం
నీ వశం!
అలసత్యం
అనాపత్యం!
పేలురోవోయ,
మానవుడా!

శ్రీ శాఖమూరి సీతారామయ్య

ప్రజల సమక్షంలో జరిగింది.

ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నప్పుడు జిల్లా పరిషత్తు అధ్యక్షులూ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులూ, ఇంకా అక్కడుండే స్థానిక కాంగ్రెసు నాయకులూ కార్యకర్తలూ కూడా మంత్రిగారి వెంటవున్నారు.

ఆ తరువాత కొన్ని రోజులకు తురుగ్రహవశాత్తూ ఈ పాఠశాల నిర్మాణం రాజకీయ సమస్యగా రూపొంది, రభసలోకి దిగింది. ఇది యెందుకు దిగిందో అర్థంకాదు. దీనికి సమాధానం, కాంగ్రెస్‌వాదులే ఆత్మపరిశోధన చేసుకుని చెప్పకోవలసి వుంటుందేమో...

పాఠశాలా భవనానికి 'మార్క్ అవుట్' చేసి చట్టబద్ధంగా నిర్మాణానుమతిని ప్రసాదించడానికి వైరా పంచాయతీ సమితినుండి సూపర్వైజర్ గ్రామంలోనికి రాగా, కాంగ్రెసులోని ఒక వర్గానికి చెందిన కొందరు పలుకుబడిగల వ్యక్తులు, ఈ స్థలంలో పాఠశాలనిర్మించడానికిష్టపడనని ఆటంకపరచారు. కొలతపరికి రాలనుతోలగించి, మార్క్ అవుట్ కార్యక్రమాన్ని ఆపివేశారు. ఈ సంఘటనను గురించి సూపర్వైజర్ సమితికి నివేదించగా, సమితివారు జిల్లా పరిషత్తుకు తెలియపర్చారు. దానిమీద జిల్లా పరిషత్తు కార్యదర్శి, వైరా సమితి బి. డి. ఓ. గారికి లేఖవ్రాస్తూ, గ్రామంలోకి వెళ్ళి యీ సంఘటనపై విచారణ జరిపి, భవన నిర్మాణానికి ఆస్థలములో 'మార్క్ అవుట్' యిప్పించవలెనేనీ, అవసరం అనుకుంటే పోలీసు సహాయంకూడా పొందవలెనీ ఆదేశించారు. ఈ ఆదేశాను సారం ది 10-8-61 న బి. డి. ఓ. సూపర్వైజరు వెంటబెట్టుకుని గ్రామంలోకి వెళ్ళి మార్క్ అవుట్ యిప్పించాము అట్లు పైన భవన నిర్మాణం ప్రారంభింపగా, ఒక ముఖ్యవారు మళ్ళీ అడ్డం వచ్చి పని సాగనీయలేదు. దానిమీద సమితివారు పోలీసు శాఖకు వ్రాశారు. పోలీసులు అక్కడ మకాం వేసి, శాంతిభద్రతలలో పాఠశాల పనికి అడ్డురావలదని హెచ్చరించారు..... కొన్నాళ్ళకు పునాదుల తవ్వారు. పునాదికట్టడానికి కావలసిన సామగ్రి కూడా అక్కడకు చేరవేయబడింది.

అయితేనేమి! జిల్లాపరిషత్తులో అధికారంగల కాంగ్రెస్ వ్యక్తులకు అండదండలుగా వుండే స్థానిక కాంగ్రెసువాదులు కొందరు, ఈ భవన నిర్మాణం శ్రీ దేవులపల్లి గోపాలరావుగారి ఆధ్వర్యాన జరగనివ్వకుండా అడ్డుకోవాలని కుట్రలు పన్నుతూనే పున్నారు పంచాయతీ సర్పంచ్, అందులో భాగంగా గోపాలరావుగారిపై అవిశ్వాస తీర్మానంపెట్టి నెగ్గించుకున్నారు. భవననిర్మాణం తుంటుపడింది.

ఆతర్వాత అనేక విజ్ఞప్తులూ, అభ్యర్థనలూ అందజేసినమీదట కుర్నవెల్లి గ్రామంలోని పాఠశాల స్థలాన్ని గురించి పరిశీలన జరుపవలసిందిగా అసిస్టెంట్ అన్న విషయం విచారించకుండా అదే దరఖాస్తు వెనకటిలో కైమన్ తన పుత్రరులు వ్రాశారనటం, అది తిరిగి సమితి సూపర్వైజర్‌కు సంప్రదాయ విరుద్ధంగా అందటమూ - ఇదంతా ఆశ్చర్యకరంగా వుంది.

అసిస్టెంటు ఇంజనీరు 24-11-61న స్థల పరిశీలనకు గ్రామంలోకి వస్తారని తెలిసినతరువాత అప్పటికి సరిగా నాలుగు రోజుల క్రిందటనే గ్రామ పంచాయతీ సమావేశం జరిగినప్పటికీ మళ్ళీ ఒక అత్యావసర సమావేశాన్ని 22-11-61 తేదీన ఏర్పాటు చేసి, 'పాఠశాల స్థలం మార్చివేయ-ప్రాతినిధ్యం మార్పిడి, అనే చర్చనీయాంశం ప్రవేశపెట్టారు.

తీర్మానానికి అనుకూలంగా ముగ్గురు, ప్రతికూలంగా ముగ్గురూ ఓటు చేశారు. సర్పంచ్ తన కాస్టింగ్ ఓటు ఉపయోగించి, తీర్మానం నెగ్గినట్లు మినిట్సులో వ్రాయించారు.

ది 24-11-61 న అసిస్టెంట్ ఇంజనీయర్ సమితి బి.డి.ఓ., సూపర్వైజరీ, తదితర అధికారులు గ్రామంలోకి వచ్చారు. కాస్టింగ్ ఓటుతో నెగ్గిన తీర్మానంలో ప్రత్యామ్నాయంగా సూచించిన స్థలాన్ని మాత్రమే చూడవలసి వుంటుంది. అక్కడ గుమిగూడిన చాలమంది గ్రామస్థులు ఆక్షేపణ తెలుపుతున్నా, అధికార మూలా చూడవలసిన అసిస్టెంట్ ఇంజనీయర్ ఆ మూడోస్థలం కూడా చూశారు. ఆ స్థలం మధ్యలో ఒక 'రైస్‌మిల్లు' ఏర్పాటులుంది. అయినా కొలతలూ గిలతలూ తీసుకొన్నారు.

మళ్ళీ యీ తతంగం ఎంతకాలం సాగుతుందో తెలియదు. పాఠశాలకు భవనమే నేడు లేకుండా ఏళ్ళు పూర్తయ్యాయి. ఇప్పటికైనా కొందరు వ్యక్తుల సంకుచిత, అక్రమ అభ్యంతరాలను పురస్కరించుకొని ఒక గ్రామంలో శాశ్వత ప్రయోజనం చేకూర్చే పని యెందు కింత నిరాదరణ చేయబడుతున్నదో ప్రభుత్వం గమనించాలి. ఇటువంటివిషయాన్ని స్థానిక కాంగ్రెస్ వాదులు ప్రతిష్ఠకు సంబంధించిందిగా భావించడం సబబా?

అధికార వికేంద్రీకరణ పథకంలో అధికసంఖ్యాక ప్రజల మాటకూ, పంచాయతీసమితి జేసిన నిర్ణయాలకూ, అధికారులు నిపుణులకూ విలువలేదా? నిబంధన, ప్రకారం అందరి అభిప్రాయం పొందినతోట భవన నిర్మాణార్థం ఇంతవరకు పన్నించిన డబ్బంతా బూడిదపాలు కావలసిందేనా?

భువనేశ్వరంలో జరిగిన వ్యవసాయాధికారుల ఈ కుర్నవెల్లి పాఠశాల పుస్తకం ఒక మచ్చుతునక మాత్రమే...వద్దన్నా, కర్ణన్నా అత్తగారి పెత్తనంలోనే అంతా జరగాలన్న సామెతగా, అధికార వికేంద్రీకరణ పథకం అనేది కేవలం కాంగ్రెస్ వారి పెత్తనం కోసమూ, మాటపట్టింపులకోసమే అయితే గ్రామాలు బాగుపడటం దుస్తరం.

స్వీకారం

మహాశతకము

రచయిత:
డాక్టరు మాచీపల్లి కపిలేశ్వరస్వామి
పుటలు 38 : వెల 40 న.పై.

ప్రతులకు: అంబికా మెడికల్ స్టోర్సు నరసాపురం (పోస్టు) పశ్చిమగోదావరిజిల్లా.

హెల్సింకీ ప్రపంచయువజనోత్సవాల్లో పాల్గొన్న

శ్రీ యస్. ఆర్. దాసరి
ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య
ఉపాధ్యక్షుడు



శ్రీ కొల్లి నాగేశ్వరరావు
ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్
ప్రధాన కార్యదర్శి

బల్గేరియన్ కథానిక

తాతయ్య పొలం

—క్రోపమ్ గ్రిగోరోవ్

తాతయ్య చాలా ముసలివాడు. కాని ఆయనది గట్టిశరీరం, కష్టపడి పని చేస్తాడు. బయటికి వెళ్ళినప్పుడు ఆయన కెవరో ఒకరు వెంటవుండాలి. వంట చెరకు తీసుకు రావడానికి వెళ్ళేటప్పుడుకూడా, బండి సిద్ధంచేసి భార్యను పిలిచేవాడు. "వేరంటే, ఎప్పుడు నాకోసం కాపుకునికూర్చుంటావ్?"

అప్పు ఆయనవేపు చూసి చిరునవ్వు నవ్వేది; "ఏం నేను కూడా ఎందుకో నువ్వు మగవాడె నను కుంటున్నావేమో, గీకంటే నేనే నయం" అనేది అప్పు.

తాతయ్యకు కొంచెం కోపంవచ్చేది. ఏకో గొణిగినవాడు 'ఛవా లేదుత్, పద, పద' అనేవాడు.

అప్పు వెళ్ళయా, కోటు తొడుక్కుని బయలుదేరేది. మేము చాల పేద వాళ్ళము. ఇంట్లో ఏదైనా వస్తువు మరమ్మత్తు చేయాలంటే పనివాడిని పిలిచేస్థోమతలేదు. తాతయ్య అన్ని పనులు స్వయంగా చేసేవాడు. ఆయనే కర్రతీసుకువచ్చి నాగలికి విడి తయారు చేసేవాడు. లేనిబండి కేదేనామరమ్మత్తు వస్తే పడ్డంగినో, కమ్మరినో పిలిచేవాడు కాదు. పాతకేతుమక్కు ఏదో ఒకటి తెచ్చి మేకులేసి కొట్టి ఎలాగో మరమ్మత్తు చేసేవాడు. అందుకే ఇంట్లో ఏపేని సమస్యగా వుండేది కాదు. ఎడ్లుకూడా మాలాగే వుండేవి. బుర్జెల్యా చిన్నది. కొంచం పసుపు రంగులో వంకరలు తిరిగిన కొమ్ములతో వుండేది. పట్కానా దాని కంటే కొంచెం పెద్దది. గోధుమ రంగులో వుండేది. ఎముకలు బయటికి కనిపిస్తూ బక్కచిక్కి వుండేవి. దానిపళ్ళు రెండు రాలిపోయాయి. వాటికి మంచి దానా వుండేదూ ఎప్పుడో ఏడాదికొకటి రెండుసార్లు, అంటే ఈస్టరో, క్రిస్టమస్ పండుగనో వాటికి ఉలవలో, లేలసిండో దొరికేది.

నేను చిన్నప్పుడు తాతయ్య ప్రక్కనే కూర్చుని ఆడుకునేవాడిని. ఆయన పనితనమంతా నేను కూడా నేర్చాను. ఆయన పరికరాలు, చాలా సులభంగా వుపయోగించవచ్చును. ఆయన పరికరాలలో ముఖ్యమైనది గొడ్డలి. కర్రలు కొట్టడం నుంచి మనుష్యులు చేయడంవరకూ అన్ని దానితోనే. కొంచెం పెద్దవాళ్ళి కాగానే నేను అప్పుకు సాయపడేవాడిని. ఆమె సంతోషించేది. నేనంటే తాతయ్యకూ, అప్పుకూ ఎంతో అభిమానం. నేను తాతయ్యా కలిసి పొలానికి వెళ్ళేవాళ్ళము. అప్పుడప్పుడు తన జోళ్ళు తొడుక్కుని నేను కూడా ఎడ్లతో కాయడానికి వెళ్ళేవాడు. మేము అడవి వెళ్ళినప్పుడు దుట్టకాల్చుకోడానికి నిప్పు కోసం నన్ను పంపించేవాడు. ఎక్కడో దూరంగా అడవిలో కర్రలు కొట్టే వాళ్ళిద్దరికి నిప్పు తీసుకుని వస్తూవాడిని. తాతయ్య ఎంతో సంతోషించేవాడు. ఆయన నిత్యసంతోషి. ఎప్పుడూ చిరునవ్వు నవ్వుతూవుండేవాడు. ఆయన అడుగులతో నా పిఱ్ఱ లెప్పుడు గాంపెం బుర్రపుడేది, కానినా కంతో ఆనందంగా వుండేది. తరవాత దుట్ట ముట్టించి పొగ ఏలేవాడు - ఒక క్షణం నిశ్శబ్దం నావుండి "ఇకపద, చాలని పుంది" అనేవాడు.

ఒక పాత సమాలంలో ఇంటి దున్నడానికి సన్నాహాలుజేశాము తాతయ్య నాగలి, ఎడ్లకు పూజా అన్ని సిద్ధం చేశాడు. మర్నాడు తెల్లవారుఝామున నేను కూడాలేచి తాతయ్యతో బయలుదేరాను. ఎడ్లను అలంకరించాము. తాతయ్య ఎడ్లకొమ్ముల, పూజ పూలదండలుకట్టేడు. దూరంగా వున్న పొలాన్ని దున్నడానికి బయలుదేరాము. తాతయ్య బండిలో నాగలీ, గోనెసంచీలో విత్తనాలు, ఎడ్లకు గడ్డి వుంచాడు. అప్పు మాకోసం ఒక సంచిలో భోజనం వుంచి శాలువ వేసుకుని భుగభుగమంటున్న తలదువుకుంది.

"సువ్వుకూడా కిలువ వేసుకో రాదా" అన్నది అప్పు తాతయ్యతో.

తాతయ్య చిరునవ్వు నవ్వి, 'నువ్వు వేసుకున్నావు గదా, చాలు లే' అన్నాడు.

తాతయ్య ఎప్పుడూ చలికి వెళ్ళేవాడు కాదు. తాతయ్య బండిమీద కెక్కి 'ఛుధం, ఛుధం' అంటూ ఎడ్లను నడిపించాడు. అవి మెల్లగా నడక సాగించాయి.

మేము పొలానికి చేరుకునే సరికి తెల్లవారింది. ఆకాశంలో అక్కడా అక్కడా మబ్బులున్నాయి. క్రమంగా ఆకాశమంతా అలుముకున్నాయి. పెద్ద పొలం కొండలలో వుంది. ఆరోజు పొలం దున్నే వాళ్ళం మేమే. యింకా కనూ రాలేదు. మట్టూ అంతా నిర్జనంగా ప్రశాంతగావుంది' పొలంవెనుక అడవివుంది. పైన పక్షులు ఎగురుతున్నాయి. మేము బండిలోంచి సామాన్లు దింపాము. తాతయ్య విత్తనాల సంచినొక్క తన కోటుకు పేడుతు నాగలి వద్దకు గుచ్చిన్నడం మొదలెట్టాడు. నేను ఎడ్లను నడిపించాను. ఎక్కువగా వున్నకొండ మీద పొగమంచుక్రమంగా మాపేపుకిదిలివచ్చింది. వానపడడం మొదలైంది.

"ఆహా, ఏ వుద్వస్తంరా - మనం ఇవాళ మొదలెట్టడమే చాలమంచిదైంది. మాశావా-పద పద" అన్నాడు తాతయ్య.

తాతయ్య ఎడ్లను కర్రతో ఆదిలించాడు. నేను ముందుకు నడిచాను. బుర్జెల్యా వెనక్కి లాగింది. నేను వెనక్కి తిరిగి మాసేపటికి తాతయ్య కలుపు మొక్కలలో చిక్కుకున్న నాగలిని పైకిలాగుతున్నాడు. మేము భూమిని దున్నుతున్నట్టు లేదు, కోళ్ళు లాగ నేలమీద గీతలు పెడుతున్నామంటే.

కొన్నిచోట్ల కలుపు మొక్కలు, తుప్పలు పెల్లగించబడ్డాయి. కొన్నిచోట్ల ఎక్కడి తుప్పలక్కడే వున్నాయి. ఒకసారి పెట్టానా కట్టలు తప్పించుకొని ముందు కెళ్ళింది. రెండో ఎడ్డుకూడా ప్రక్కకు జరిగి తిలాదిం చింది. ఎవరోవిరిగిన దర్వాజైంది. రెండో ఎడ్డుకూడా ముందుకు వెళ్ళాయి. తాతయ్య వాటిని అదుపులో వుంచడానికి కేకవేశాడు.

"ఏయ్, నిలబడు. చక్కపుళ్ళి నిలబెట్టరా. నాగలి విరిగిపోయింది. ఇప్పుడేం చెయ్యాలి!"

నేను ఎడ్లను నిలబెట్టి, తాతయ్య దగ్గరికెళ్ళాను. తాతయ్య మట్టిలోంచి ఎక్కలాగాడు.

"మాదరా ఏమయింపో, నాగలి విరిగింది."

తాతయ్య ఒక కర్ర తీసుకువచ్చి నాగలి మరమ్మత్తు చేయడానికి చాల సేపు పట్టింది. పొలంమంతా దట్టంగా వ్యాపించింది.

"గంటసేపాడా మనలాగే వుంటుందిలే," అన్నాడు తాతయ్యవ్వుతూ. "బలవంతంగా ఏదీ చేయలేము. ఈ పుల్లలందుకూ పనికిరావు. వాటికి మీతోసం ఎక్కడికైనా పంపించాలి. వాటికష్టం బలంవస్తుంది. మనకేగాని ఇవి నాగలి వుంటేనా!... ఇది కష్టమైనా బ్రతుకు నాయనా ... చాల కష్టమైనా బ్రతుకు...."

తాతయ్య మొగంలో విషాదచ్ఛాయలతో కూడిన చిరునవ్వు కనిపించింది. ఆయన తన్నుతాను మాటకొని నవ్వుకున్నాడు. తన నాగలినీ, ఎడ్లనూ, ఎండు గడ్డీ - తన వారి ద్వారానే మాటకొని నవ్వుకున్నాడు.

"మనం ఒట్లు విరుచుకుని కష్టపడుతున్నాము. పుల్లనిహింసిస్తున్నాము. దినికన్నప్పుడైనా అంతముందా?"

తాతయ్య దినాలంగా ఆలోచిస్తూ కూర్చో వడంమాసి నాకు చాల బాధ కలిగింది ఎడ్లకు గడ్డివేసి, మేము కూడా యింత తిండితిని, మళ్ళీ దున్నడం మొదలెట్టాము. తాతయ్య విత్తనాలు జల్లేడు. చాల్లు లోతుగా లేకపోవడం వల్ల విత్తులమీద సరిగా మట్టి కప్పడానికి వీలులేకపోయింది. మే మింటికి వెళ్ళాక పక్షులు ఏరుకు తినేసినా తినవచ్చు. తాతయ్య వ్యవసాయ మలా వుండేది.

శీకటిపడే వేళలో మేము ఇంటికి బయలుదేరాము. చిన్న చినుకులు పడుతున్నాయి. దారిలో తాతయ్య పెద్ద నిట్టూర్పుతీసి, మళ్ళీ యిలా అన్నాడు.

"పొలాలన్నిటికి కలిపి, సమిష్టిగా సాగుచేయాలి. అంతేగాని, యిలా వ్యవహారం సాగదు. ఏదో ఒక మార్గం చేపట్టాలి."

ఆయన మాటలు నిజమయాయి. కాని తాతయ్య దినిపోయాడు ఆయన ట్రాక్టరు చూడలేదు. ఈనాడు మా పొలంలో దున్నడం మహాసవదానా జరుగుతూంది. ఎంతోలోతుగా చాల్లుపేస్తూ ట్రాక్టరే పొలం దున్నుతుంది.

ఎయిర్-కింగ్ సైకిల్

ఆకర్షణీయాలు రు. 50/- అందుకుంటి మిగతా సైకిళ్ళు 8 నెలలలో నెల 13 రు. 15/- చొప్పున కట్టుట ద్వారా ఎయిర్ - కింగ్ సైకిళ్ళను కొనండి. పంపిణీకొలతిచ్చిన్నళ్ళనున్నయియేపనాము. ఇంగ్లీషులో వ్రాయండి.

యునైటెడ్ ఇండస్ట్రీస్, పాంపాయిం-14

డాక్టర్‌గా నుండండి

ఇంటివద్ద పోస్టుద్వారా హోమియోపతిలో వర్క్ మొదలు రిజిస్టర్డ్ కాలేజ్ డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము. వివరములకు:

INDIAN HOMOEOPATHIC COLLEGE
(VAV) JULLUNDUR CITY.

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు

హోమో-డ్రాక్ మాల్ట్!

హోమో-డ్రాక్ మాల్ట్ శీఘ్రశక్తి నొసంగి, ఆకలిని పుట్టించే ఒక అమృతం. అది మీ ఆరోగ్యమును కాగుచేసి కారకమైన మరియు మానవకమైన అవసరతను పోగొట్టును. హోమో-డ్రాక్ మాల్ట్‌లో శక్తివిచ్ఛేదక అవయవములు కలవు. అవి రక్తకణములనైనవి కనుక సులువు పదుకుపోకుండ యిస్తాయి. పాలు కాలమాల్టు వాడుతున్న హోమో-డ్రాక్ మాల్ట్ మిమ్మల్ని శక్తిశ్రమతో ఆరోగ్యంగా ఉండేలా ఉంచుతూ పోషకత్వాన్ని పెంచుతుంది.

అతనిర్ కపూర్

కొత్త సోవియట్ చలన చిత్రాలు

సోవియట్ స్టూడియోలు తయారు చేస్తున్న చలనచిత్రాలకు యువజనుల జీవితం ప్రధాన యితివృత్తంగా ఉంటున్నది. అలెగ్జాండర్ జక్సే అనే ప్రఖ్యాత సోవియట్ చలనచిత్ర దర్శకుడు "పక్షిపాలకు టిక్కెట్టు" అన్న పేరుతో బహుళ ప్రచారం పొందిన వాలీ జెర్జానోవ్ కథనుచిత్రీకరించారు. కథలోని అంశాలను అనుసరిస్తూనే జక్సే కథలోని యువకుడు సమాజంలో తన స్థానాన్ని అన్వేషించుకోటాన్నీ, వివిధ సమస్యలకు స్వయంగా పరిష్కారమార్గాలను కనుగొనటానికి జరిపే కృషినీ చిత్రించటంలో ప్రత్యేక శ్రద్ధను చూపారు. ఈ చిత్రాన్ని ప్రథమంగా చూచిన చలనచిత్రరంగ ప్రముఖులు యిది చాలా ఆసక్తిదాయకంగానూ ప్రతిభావంతంగానూ ఉన్నదని ప్రశంసిస్తూనే కొన్ని వివాదాస్పదమైన అంశాలుకూడ ఉన్నాయని అన్నారు.

"సహచరులు" అనే ఎగ్జెనోవ